"భయ్యా, ఇక్కడ రావత్ టీ స్టాల్ ఉండేది కదా? అదేమైంది?"

"ఒకప్పుడు ఇక్కడే ఉండేది భయ్యా! ఇప్పుడింకో చోటుకి మారింది. రోడ్డు విస్తరణలో ఆ టీ కొట్టు పోయింది".

అరూప్ నిరాశ చెందాడు. కొన్నేళ్ళ క్రితం బద్రీనాథ్ యాత్ర చేశాడు. మళ్ళీ తాజాగా ప్రత్యక్షం అవడం కోసం తనలో నిలిచిపోయిన ఆ యాత్ర జ్ఞాపకాలలోదీ టీ కొట్టు! అదెంత గొప్ప టీ! టీ మసాలాని 'రావత్ కాకా' స్వహస్తాలతో తయారు చేసేవాడని చెప్పుకునేవారు.

"ఇప్పుడెక్కడుంది?"

"కొంచెం దూరంలోనే ఉంది. ముందుకి వెళ్ళి ఎడమ వైపు తిరిగి అడుగుతూ వెళ్ళండి. ఆ దారిలో మీ కారు వెళ్ళదు. అయితే...."

"అయితే...?"

"ఇప్పుడు 'రావత్ కాకా' జీవించిలేడు. టీ కొట్టుని ఛోటూ నడుపుతున్నాడు. అయితే వాడి చేతిలో కూడా అదే రుచి. కాకా కూడా ఎంత గొప్పవాడంటే- తనకి వారసులు లేరు కాబట్టి విద్యనంతా నౌకరుకి నేర్పాడు".

'ఈ పర్వత ప్రాంతాల ప్రజలకి ఎంత తీరుబాటో! అడ్రసు అడిగితే మొత్తం చరిత్ర అంతా చెబుతున్నాడు' అనుకుంటూ సీట్లో వెనక్కివాలి కళ్ళు మూసుకుంది ప్రియ.

# రావత్ టీ స్టాల్

అనువాద కథ


హిందీ మూలం
వర్షా ఠాకూర్
తెలుగు అనువాదం
కొల్లూరి సోమశంకర్




'ఈ కథ ఇలా ముగియవలసిందేనేమో' అనుకున్నాడు అరూప్. ఇక చేయగలిగిందేం లేదు. కారు ముందుకి వెళ్ళదు. అరూప్ స్మృతుల పరవశం ప్రియకి పట్టదు. వీలైనంత త్వరగా ఔలి చేరాలన్నదే ఆమె ప్రయత్నం. అక్కడ్నించి బద్రీనాథ్.

సెలవలు తక్కువ, తిరగాల్సిన ప్రదేశాలు ఎక్కువ.

అరూప్ పర్యటనా తీరు విభిన్నంగా ఉంటుంది. గైడ్లు చెప్పే ప్రదేశాలకి వెళ్ళడం అతనికి ఇష్టం ఉండదు. 'ఫలానా' సన్ సెట్ పాయింట్, 'గిలానా' వేలీ వ్యూ.. ఇవన్నీ పర్యటనల కృత్రిమ ఫలాలు. ఫోటోలు తీసి, ఫేస్‌బుక్‌లో పెట్టుకోడానికి పనికొస్తాయి, అంతే తప్ప ఆ ప్రాంతం నాడిని పట్టుకోడంలో విఫలమవుతాయి.

ఇక అరూప్ విషయానికొస్తే, ప్రతీ ప్రయాణం ఓ కొత్త కథ లాంటిది. క్రిందటిసారి మిత్రులతో కలసి బద్రీ నాథ్ వచ్చినప్పుడు- నచ్చిన చోటల్లా బండి ఆపి ముక్కూ మొహం తెలియని స్థానికులతో కబుర్లు చెప్పాడు. ఆ ప్రాంతం



ఔలిలో గవర్నమెంట్ గెస్ట్‌హౌస్ ఉంది, వీళ్ళకి అక్కడ బుకింగ్ ఉంది. మంచు కురిసే కాలం. లోకంలోని అన్నిరకాల మంచు ఆటలు ఆడే కాలం. రాత్రి అలసట గడిచిపోయింది. పగలు ఆటల్లోనూ, రోప్ వే నుంచి చూడడంలోనూ! రేపు బద్రీనాథ్ వెళ్ళాలి. అక్కడ కూడా ఒక రోజు ఉండాలి. మళ్ళీ బయల్దేరాలి. ఒక్కో క్షణం ఆనందమయం అవ్వాలి... ప్రియ ఇంటర్‌నెట్ నుంచి వివరాలు సేకరించి ఈ ప్రణాళిక తయారుచేసింది.

విశిష్టతని అడిగి తెలుసుకున్నాడు. అప్పుడే ఎవరో రావత్ టీ స్టాల్ గురించి చెప్పారు. గైడ్లు కానీ డ్రయి వర్లు గాని ఈ సంగతి చెప్పరు, ఎందుకంటే ఇలాంటివి వారి లాభా లని తగ్గించేస్తాయి మరి.

తిరిగొచ్చేటప్పుడు వాళ్ళంతా అక్కడ ఆగారు. పొగమంచు కమ్ము కున్న సాయంత్రం . పొయ్యి మీద ఉన్న టీ కెటిల్ నుంచి వస్తున్న ఆవిరి, మఫ్లర్‌లో ముఖం దాచుకున్న రావత్ కాకా. ఇంకా ఛోటూ కూడా ఉన్నాడు. కాకా టీ పెడుతుంటే, ఛోటూ వేడివేడిగా టీని గ్లాసు ల్లో అందిస్తున్నాడు. అవును, గ్లాసుల్లోనే... నిండుగా! కప్పులో ఇంత టీ పట్టదు మరి!

ఆ పరిసరాలు కథలకు నెలవు. ఒక కథ తర్వాత మరొకటి! ఆత్మల కథలు, ప్రేతాల కథలు, ప్రయాణాల కథలు, అజ్ఞాత ప్రదేశాల కథలు! ఛోటూ కూర్చుని శ్రద్ధగా వినేవాడు. ఇలాంటి కథలంటే ఛోటూకి బాగా ఇష్టం. వెళ్తూ వెళ్తూ ఛోటూకి ఓ చక్కని పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చాడు అరూప్. ప్రపంచ సాహిత్యంలోని కొన్ని ఎంపిక చేసిన విశి ష్ట కథల హిందీ అనువాదం ఆ పుస్తకం. ప్రయాణాలలో కొన్ని పుస్తకా లను, మిత్రుల్లాగా వెంటేసుకుని తిరుగుతాడు అరూప్. ఛోటూ పెద్ద గా చదువుకోలేదు కానీ, హిందీ చదవగలడు. పుస్తకం చూసి తీసి ఎంతో సంతోషించాడు.

***

అప్పటిదాక చిన్న కునుకు తీసిన ప్రియ, నిద్రమత్తులోంచి బయట పడుతూ, ''నీకో విషయం తెలుసా, రీజువెనేట్ అవడానికి రహమాన్ ఖాన్ కొన్ని రోజుల క్రితం ఇక్కడుండి వెళ్ళాడట'' అని అంది.

''అవునా? ఎక్కడికి వచ్చాడో?''

''ఖచ్చితంగా తెలియదు, కానీ నీలా టీ కొట్టుకి మాత్రం వచ్చి ఉం డడు. మామూలు జనాలు ఎక్కడికి వెళ్తారో, అక్కడికే వెళ్ళుంటాడు''.

''ప్చ్. నీకెలా తెలుసు? అతను మూసలా కాకుండా ఇతరులకి భిన్నంగా ఎందుకు ఉండడు? తనదైన పద్ధతిలో ప్రపంచాన్ని ఎందుకు అన్వేషించడు? ఎందుకంటే అతను- వందల కోట్ల విలువైన తన సినిమాలలో కూడా అలా చేయడు కాబట్టి. అవునా?''

''ఇంక చాలు. ఈ టాపిక్ ఆపేయ్'' అంది ప్రియ. రహమాన్ ఖాన్ గురించి అవాకులు చవాకులు వినడం ప్రియకి ఇష్టం లేదు. అతను హీరో. అరూప్ హీరో కాదు.

***

ఔలిలో గవర్నమెంట్ గెస్ట్‌హౌస్ ఉంది , వీళ్ళకి అక్కడ బుకింగ్ ఉంది. మంచు కురిసే కాలం. లోకంలోని అన్నిరకాల మంచు ఆటలు ఆడే కాలం. రాత్రి అలసట గడిచిపోయింది. పగలు ఆటల్లోనూ, రోప్ వే నుంచి చూడడంలోనూ! రేపు బద్రీనాథ్ వెళ్ళాలి. అక్కడ కూడా ఒక రోజు ఉండాలి. మళ్ళీ బయల్దేరాలి. ఒక్కో క్షణం ఆనందమయం అవ్వాలి... ప్రియ ఇంటర్‌నెట్ నుంచి వివరాలు సేకరించి ఈ ప్రణాళిక తయారుచేసింది.

అయితే ప్రస్తుతం ప్రియ అలసిపోయింది. విశ్రాంతి తీసుకుందా మని అనుకుంది. మధ్యాహ్నం భోజనం ఆలస్యంగా తినడంతో, నిద్ర ముంచుకొస్తోంది. అలసటగా మంచం మీద వాలింది. అరూప్ కూడా కాసేపు మంచం మీద వాలాడు, కాని అతనికి నిద్ర రావడం లేదు. ప్రియ కనీసం రెండు మూడు గంటల పాటు నిద్రపోతుంది. కాబట్టి తనదైన రీతిలో ఊరంతా తిరగడానికి అరూప్‌కి బోలెడు సమయం ఉంది. చిన్న కాయితం మీద విషయం రాసి, సైడ్ టేబుల్‌పైన ఉంచి, గది తలుపును ఆటోలాక్ చేసి బయటకి నడిచాడు అరూప్.

కొండదారులు మలుపులు తిరిగి ఉంటాయి. కొన్నిసార్లు ప్రమాదాలకీ కారణమవుతాయి. ఔలికీ, బద్రీనాథ్‌కి మధ్యగా బేస్‌గా ఉంటుంది జోషీమఠ్. అదో చిన్న ఊరు. టూరిస్టుల దృష్టి కోణంతో చూస్తే, ఏవో ప్రాచీనమైన ఆలయాలు తప్ప ఇక్కడ చూడదగ్గ స్థలా లేవీ లేవు. చలికాలంలో బద్రీనాథ్‌లోని ప్రధానాలయం మూతపడిన పుడు భగవానుడు ఇక్కడి ఓ విశాలమైన మందిరంలో పూజ లందుకుంటాడు. అంతకుమించి ప్రపంచానికి తెలిసిన విశేషాలేవీ లేవిక్కడ.

ఈ లక్షణమే స్తబ్దుగా ఉండే ఈ ఊరికి అరూప్‌ని లాక్కొచ్చింది. ఏదైనా కొత్త, అనూహ్యమైన ఘటన జరిగే అవకాశం! కార్‌ని ఓ పక్క గా ఆపి, కాలినడకన బయల్దేరాడు అరూప్. జనాల్ని అడుగుతూ అడుగుతూ పది - పదిహేను నిమిషాల తర్వాత తాను వెళ్దా లనుకున్న చోటుకి చేరాడు. నిన్న సాయంత్రం వరకూ దొరకని చిరు నామా స్థలమిది! రావత్ టీ స్టాల్! ఈ కథకి మకు టాయమానం!

ఛోటూ పెద్దవాడయ్యాడు. అరూప్‌ని చూడగానే గుర్తుపట్టాడు. పరుగున వచ్చి నమస్కరించాడు. చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకెళ్ళి కూర్చో బెట్టాడు. కెటిల్ లోంచి వేడి టీ గ్లాసులో పోసి

*ఈ ప్రపంచం చిన్నదే, కానీ విలక్షణమైంది. ట్రావెల్ గైడ్లకీ, ఫొటోలు తీసుకునే పర్యాటకులకీ దూరంగా, సంరక్షించబడిన ప్రాంతం. ఇక్కడ పుస్తకాలు చదువుకోవడం అనే ఆలోచనకి బీజం వేసింది అరూపేనని ఛోటూ అంటాడు. మొదటి పుస్తకం ఇచ్చింది తనే కాబట్టి. ఒక్కోసారి ఓ చిన్నమాట సైతం ఒకరి ప్రపంచాన్ని మారుస్తుంది. చాలామంది బాగా చదువుకుని మంచి ఉద్యోగం చేస్తూ కూడా గానుగెద్దు జీవితం గడిపేస్తూంటారు. కాస్త కొత్తదనం, కాస్త తాజాదనం ఉండవు. కొత్త వ్యక్తులని కలవడం, కొత్త కథలని వినడం, కొత్త ప్రాంతాలను అన్వేషించడం...*



ఇచ్చాడు. అరూప్ చుట్టూ చూస్తున్నాడు. ఈ ప్రాంతంలో ఏదో ఉంది. ఇక్కడికి రాకపోతే ఈ కథ పూర్తి కాదన్నట్టు ఆ మాయే తనని ఇక్కడికి లాక్కొచ్చిందని భావించాడు. రావత్ కాకా ఉన్నప్పుడు ఆ టీ కొట్టు వాతావరణం ఎలా ఉండేదో, ఛోటూ దాన్ని ఇప్పటికీ అలాగే ఉంచాడు. స్థలం మారిందంతే! పిత్రార్జితంగా రావత్ కాకాకి వచ్చిన ఇల్లు ఇప్పుడు ఛోటూ ఆధీనంలో ఉంది. అదే ఆత్మీయతతో కూడిన వెచ్చదనం, అదే టీ, అదే పొయ్యి, దాంట్లో నలువైపులా సెగలు. మధ్యలో ఒక తెర ఉంది. ప్రశాంతంగా కూర్చుని టీ తాగాలనుకునే వారి కోసం తెరకి కాస్త దూరంగా కిటికీ పక్కగా ఓ మూల! అక్కడ కొన్ని కుర్చీలు వేసున్నాయి. ఎదురుగా ఓ పెద్ద పుస్తకాల అల్మారా తెరిచి ఓ పుస్తకం ఎంచుకుని బయటకు తీశాడు.

"ఈ పుస్తకం నీకెక్కడ దొరికింది? ఇంత గొప్ప కలెక్షన్ పెద్ద పెద్ద లైబ్రరీలలో కూడా ఉండదు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకి చెందిన ఎంపిక చేసిన కథలు నీ దగ్గరున్నాయి. ఈ పుస్తకాలు ఇక్కడెక్కడా దొరకవు. వీటి గురించి ఎవరికీ తెలియదు కూడా..." అన్నాడు అరూప్ ఆశ్చర్యంగా.

ఛోటూ చిన్నగా నవ్వాడు. "మొదలు పెట్టిందే మీరు సార్. రావత్‌కాకా టీ కోసం ఎక్కడెక్కడి నుంచో వచ్చే జనాలు, మీరిచ్చిన పుస్తకం నేను చదువుతుండడం చూసి, వాళ్ళూ తమ తమ పుస్తకాలు చదువుకునేవాళ్ళు. ఈ అలవాటు చాలా రోజులు కొనసాగింది. అప్పటి ఖాతాదారు లంతా తమ మిత్రులకి ఈ ప్రాంతం గురించి చెప్పి, ఈ కొట్టూ, పుస్తకాల గురించి తెలియ జేస్తారు. కొత్తవాళ్ళొస్తారు, ఏదో ఒక పుస్తకం ఎంచుకుని కూర్చుంటారు, బోలెడన్ని టీలు తాగుతారు. తమకిష్టమైన పుస్తకాలని ఇక్కడ వదిలి వెళ్తారు. మొదటి పేజీ మీద తమ సందే శం రాస్తారు.." చెప్పాడు ఛోటూ.

"అవునా! ఎంత మంచి ఆలోచన! మన దేశీయులు, విదేశీయులు ఎంతోమంది ఇక్కడికి వస్తూంటారు కదా, మరి దీని గురించి వార్తలెందుకు తెలియడం లేదు? ఇలాంటి వార్తలంటే మీడియా వాళ్ళకి మక్కువ కదా?" అడిగాడు అరూప్.

"నిజానికీ వార్త అందరికీ తెలియాలని మేము అనుకోలేదు. ఈ స్థలంలో ప్రశాంతత ఉం డాలి, టూరిస్టుల కోలాహలం కాదు. టీ, పుస్తకాలంటే ఆసక్తి ఉన్నవాళ్ళు వస్తూంటారు, అదృ ష్టం కొద్దీ ఈ ప్రాంతాన్ని వెతుక్కుంటూ వస్తారు" చెప్పాడు ఛోటూ.

"నేను వెతుక్కుంటూ వచ్చినట్టు.."

"నిజానికి మీ కోసం నేను చాలా రోజుల నుంచి ఎదురు చూస్తున్నాను. మీకు ధన్యవాదాలు చెప్పుకోవాలి. ఏదో ఒక రోజు దేవుడు నా ప్రార్థన వింటాడని నాకు తెలుసు"

అరూప్ ఒక గుక్క టీ తాగాడు. ఎప్పుడో రావత్ కాకా చేసిన టీ రుచే! ఇంతదూరం నడిచి వచ్చినందుకు సంతృప్తి కలిగింది అరూప్‌కి. పుస్తకాల అల్మారా లోంచి మరో పుస్తకం దేన్ని ఎంచుకోవాలో అర్థం కాలేదు. మరోవైపు చీకట్లు, మంచు మరింత దట్టమవుతున్నాయి.

ఇంతలో ప్రియ ఫోన్ చేసింది. "ఎక్కడ ఉన్నావు?"

"వచ్చేస్తున్నా. నువ్వు టీ ఆర్డరు చేసుకో. నాకు వద్దు"

"టీయా? నేను మన పక్క రూం గెస్టులతో కలిసి ఈవెనింగ్ స్నాక్స్ కోసం రెస్టారెంట్‌కి వెళుతున్నా. నువ్వు రాగలవా?"

"రాలేను. మీరు ఎంజాయ్ చెయ్యండి" అన్నాడు అరూప్. అంతకుముందే పక్క రూమ్ గెస్ట్‌లతో అరూప్‌కి పరిచయమైంది. మంచి మనుషులు. ఇంతలో వెనుక వైపు నుంచి ఇద్దరు రష్యన్లు టీ కొట్లోకి వచ్చి అరూప్ పక్కన కుర్చీల్లో కూర్చున్నారు. ఛోటూ వాళ్ళ భాషలో మాట్లాడుతున్నాడు, ఎక్కడైనా సరైన పదం దొరకకపోతే, అతికీ అతకని ఇంగ్లీషులో మాట్లాడుతున్నాడు.

ఈ ప్రపంచం చిన్నదే, కానీ విలక్షణమైంది. ట్రావెల్ గైడ్లకీ, ఫొటోలు తీసుకునే పర్యాటకులకీ దూరంగా, సంరక్షించబడిన ప్రాంతం. ఇక్కడ పుస్తకాలు చదువుకోవడం అనే ఆలోచనకి బీజం వేసింది అరూపేనని ఛోటూ అంటాడు. మొదటి పుస్తకం ఇచ్చింది తనే కాబట్టి. ఒక్కోసారి ఓ చిన్నమాట సైతం ఒకరి ప్రపంచాన్ని మారుస్తుంది. చాలామంది బాగా చదువుకుని మంచి ఉద్యోగం చేస్తూ కూడా గానుగెద్దు జీవితం గడిపేస్తూంటారు. కాస్త కొత్తదనం, కాస్త తాజాదనం ఉండవు. కొత్త వ్యక్తులని కలవడం, కొత్త కథలని వినడం, కొత్త ప్రాంతాలను అన్వేషించడం... ఇలాంటి వాటికి వాళ్ళకి తీరికే ఉండదు. తీరిక దొరికితే.. షెడ్యూల్ రూపొందించుకుని బయల్దేరుతారు.

"ఇక వెళ్తాను ఛోటూ. నీ లోకాన్ని చూసి ఎంతో సంతోషం కలిగింది. అప్పుడప్పుడు వస్తూంటాను నీ కథలు చదవడానికి..."

"ఇంత త్వరగానా? నేను మీతో మాట్లాడవలసినది చాలా ఉంది"

"అలాగా, అయితే ఓ పని చేయ్. నాతో ఏమేం మాట్లాడాలనుకుంటావో, ఏయే కథలు వినిపించాలనుకుంటావో- వాటన్నింటినీ ఒక డైరీలో రాస్తుండు. డైరీ నిండిపోయాకా, నాకు పోస్టులో ఈ అడ్రసుకి పంపించు" అంటూ తన అడ్రసు రాసిచ్చాడు అరూప్. మళ్ళీ కలుస్తానంటూ వీడ్కోలు చెప్పి తిరిగి తన ప్రపంచంలోకి వెళ్ళిపోయాడు అరూప్.

***

"ఓయ్, ఇదేదో కవర్.. ఆ డైరీలోంచి పడింది చూడు.." రహమాన్ ఖాన్ తాజా బ్లాక్‌బస్టర్ సినిమా చూడడానికి సన్నద్ధమవుతోంది. ప్రియ. అరూప్ ఆ రోజు పొద్దున్నే పోస్టులో వచ్చిన ఛోటూ డైరీ చదువుతున్నాడు. అందులోంచే ఆ కవర్ జారిపడింది. ప్రియ కవర్ చించింది. అందులోంచి ఓ కాగితం బయటకి తీసింది.

*"**అరూప్ భయ్యా!** అక్కడికి తరచూ వెడుతున్నాను. కాసేపు సోమరిగా అటూ ఇటూ తిరుగుతాను. కొన్ని కథలు వింటాను, మరికొన్ని కథలు చెబుతాను. జనాలకి దూరంగా కోలాహలానికి దూరంగా! ఈసారి మీ ప్రస్తావన వచ్చింది. మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటే బావుంటుందనిపించింది. నాదీ, ఛోటూదీ, ఇంకా ఇక్కడికి వచ్చివెళ్ళే ఎందరెందరి జీవితాలలో చిరునవ్వులు ప్రసరింపజేసిందుకు ధన్యవాదాలు. ఈ టీ, ఈ కథలు... కుశలంగా ఉండాలి. మీ అభిరుచి వర్ధిల్లాలి.*

*ప్రేమతో*

*రహమాన్ ఖాన్*

*అనువాదకుని సెల్ నెం:9948464365*